## విదేశాల్లో ఉద్యోగావకాశాలు

మహబూబాబాద్, జూన్ 21 : హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా, డిగ్రీ, హోటల్ పరిశ్రమలో ఫుడ్ అండ్ బెవరేజెస్ సర్వీస్‌లో అనుభవం ఉన్న వారికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలున్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆర్డీస్‌వీ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత వయసు 22 నుంచి 27 ఏళ్లు ఉండాలని, పాస్‌పోర్టు ఉన్న అభ్యర్థులకు 'తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ' హైదరాబాద్ ఆధ్వర్యంలో జపాన్‌లో ఉద్యోగ అవకాశాలుంటాయన్నారు. ఆసక్తి ఉన్న వారు కలెక్టరేట్‌లోని ఉపాధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

## మోదీ దిష్టిబొమ్మ దహనం

మహబూబాబాద్, జూన్ 21 : నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ యూత్ నాయకులు గురువారం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు మాట్లాడుతూ.. నీట్‌లో జరిగిన అవకతవకల వల్ల 23లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షను ప్రక్షాళన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మిట్ట కంటి నరేశ్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి జులుగుల భాస్కర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనావత్ రాజేశ్‌నాయక్, శ్రావణ్‌కుమార్, చరణ్, చరణ్‌గౌడ్, పవన్‌నాయక్, సాయితేజ, నరేశ్‌రెడ్డి, రాంపల్లి నవీన్, దిలీప్, రఘు పాల్గొన్నారు.

### నెల్లికుదురులో..

నెల్లికుదురు : నీట్ పరీక్ష పేపర్ లీకేజీకి నిరసనగా కాంగ్రెస్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.. తక్షణమే నీట్‌ను రద్దు చేయాలని, కేంద్రమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

కేసముద్రం, జూన్ 21 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని హమాలీ, మిల్లు వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి బండి రాజు అన్నారు. లేబర్ కోడ్‌ల రద్దు కోసం ఈ నెల 23న మహబూబాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సదస్సు కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు నష్టం కలిగేలా కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయొద్దన్నారు. 12 గంటల పని విధానాన్ని తీసుకరావడం కార్మికుల శ్రమను దోచుకోవడమేనన్నారు. సకినాల ఐలయ్య, రాజు, లేతాకుల రాంరెడ్డి, దూడయ్య, వీరయ్య, మల్లయ్య, వెంకటేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

## ఎంపీవోపై చర్యలు తీసుకోవాలని ధర్నా

కేసముద్రం, జూన్ 21: వేతనాలు అడిగిన జీపీ కార్మికుడిపై దుర్భాషలాడిన ఎంపీవోపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఆకుల రాజు, కుంట ఉపేందర్ మాట్లాడుతూ.. వేతనాలు ఇచ్చి తమ ఇబ్బందులు తొలగించాలని కోరిన కార్మికుడు మంగీలాల్‌పై పంచాయతీ అధికారి దుర్భాషలాడి, అవమానపరిచి బయటకు పంపడం బాధాకరమన్నారు. జీపీ కార్మికుడిన అవమానపరిచిన ఎంపీవోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ దామోదర్, ఎస్సై వంశీధర్, ఎంపీడీవో రవికుమార్ కార్మికుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి శాంతింపజేశారు.

వర్షాల కోసం అడవితల్లిని కొలుస్తున్న మహిళలు

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మార్నాపురం నరసయ్య,** S/o : **నారాయణ, వయస్సు** : 53 సం||లు, **వృత్తి** : కూలీ, నివాసం : ఇ.నెం. 2-2-37, లక్ష్మీనగర్, ఖానాపురం హవేలీ, మండలం : ఖమ్మం అర్బన్, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: పురపాలక సంఘం మహబూబాబాద్, మండలం, మండల పరిషత్తు మహబూబాబాద్, జిల్లా మరియు జిల్లా పరిషత్తు మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలోగల గుమ్ముడూరు రెవిన్యూ గ్రామములోని సర్వే నెం. 115/1, 115/2, 115/4, 125/1, 127/2, 119/1, 119/3, 120, 121, 122 మరియు 127/1 మిం.లే., ప్లాట్ నెం. 312లోని ఖాళీ స్థల విస్తీర్ణం 145.00 చ||గ||లు, సమము 121.23 చ||మీ||లు, సదరు స్థలములో ఎలాంటి నిర్మాణములు లేవు, ఏ వార్డు బ్లాకుకు సంబంధించింది కాదు, **డాక్యుమెంట్ నెం. 13417/2019,** గల ఆస్తికి హద్దులు: **తూర్పు** : 30 ఫీట్ల ప్రపోజుడు రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం. 360 & 361, **ఉత్తరం** : ప్లాట్ నెం. 313, **దక్షిణం** : వాంకుడోతు వీరన్న గారి వ్యవసాయ భూమి.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## వర్షాల కోసం అడవితల్లికి పూజలు

గూడూరు, జూన్ 21 : వర్షాల కోసం మండలంలోని గొల్ల గూడెం గ్రామస్తులు శుక్రవారం అడవి తల్లికి పూజలు చేశారు. తమ కుటుంబాలతో కలిసి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలోకి వనభోజనాలకు వెళ్లి, అడవితల్లిని పూజించారు. అనంతరం మహిళలు అడవితల్లిని కొలుస్తూ, వానలు పడాలని కోలాటం ఆడారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు మండల కొము రయ్య, మంగ చేరాలు, మండల ఉపేందర్, కుండె కిషన్, కోరె పాపయ్య, భిక్షపతి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565


# సార్ ఆశయాలను సాధించాలి

- జిల్లావ్యాప్తంగా జయశంకర్ వర్ధంతి
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు

ఇనుగుర్తి : ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తొర్రూరు, జూన్ 21 : జయశంకర్ సార్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆర్డీవో నర్సింహారావు అన్నారు. జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవరకొండ కృష్ణప్రసాద్, సిరికొండ విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ వినోద్‌కుమార్, సీఐ సంజీవ్, ఎస్సై జగదీశ్, కౌన్సిలర్ రాము, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు శ్రీనివాస్, సోమసత్తయ్యాచారి, రాగి శ్రీనివాస్, శ్రీనివాస్, కుశాల్, నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్ : జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

తొర్రూరు : జయశంకర్ సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్డీవో నర్సింహారావు

**మహబూబాబాద్ రూరల్ :** ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సంకెపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మార్వాడీ సత్రంలో జరిగిన సమావేశంలో ఆయన జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సార్ సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వెంకటేశ్వర్లు, మంగీలాల్, వీరన్న, రమేశ్, ప్రసాద్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి : జయశంకర్ సార్ వర్ధంతిని మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతమల చంద్రయ్య, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, ఎంపీటీసీలు రజితా శ్రీనివాస్, తమ్మడపల్లి రజినీకుమార్, మాలోత్ మంజులా మంగ్యానాయక్, గండు నాగన్న కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దవంగరలో..

పెద్దవంగర : ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్ మాట్లాడుతూ.. జయశంకర్ సార్ స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆయన సేవలు కొనియాడారు.

## సివిల్స్‌కు ఉచిత శిక్షణ

మహబూబాబాద్, జూన్ 21 : సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్- 2025 కోసం అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ (శారీరక అంగవైకల్యం కలిగిన అభ్యర్థులు)లకు ప్రిలిమ్స్, మెయిన్స్ కోసం జూలై 21న ప్రవేశ పరీక్షలో ఎంపికైన వారికి హైదరాబాద్‌లోని స్టడీ సర్కిల్‌లో 10 నెలల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తామన్నారు. డిగ్రీ పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించొద్దన్నారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శిగా ఎల్లయ్య

మహబూబాబాద్ రూరల్, జూన్ 21 : మానుకోట పట్టణానికి చెందిన కోండ్ర ఎల్లయ్యను ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శిగా శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నియమించారు. దండోరా ఉద్యమం, పేదల సమస్యలపై పోరాటం చేసిన ఎల్లయ్యను నియమించడంపై పట్టణ పుర ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

బాలికల హాస్టల్ వద్ద ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## చిల్కోడు వసతి గృహాన్ని ప్రారంభించాలి

డోర్నకల్, జూన్ 21 : చిల్కోడు మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని తక్షణమే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు గుగులోత్ సూర్య ప్రకాశ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం చిల్కోడు మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వసతి గృహం శిథిలావస్థకు చేరుతున్నదన్నారు. డీఈవోకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాద్రి, రాజేశ్, నేహ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు, జూన్ 21 : దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వ వెంటనే పరిష్కరించాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ రూ.6వేలు ఇవ్వాలని, స్థలాలు ఉన్న వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అవసరమున్న దివ్యాంగులు ట్రైసైకిళ్లు, చెవిటి మిషన్ తదితర పరికరాల కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

## న్యాయం చేయండి ..

### మంత్రి, ఎమ్మెల్యేకు బాధితుల వేడుకోలు

బయ్యారం, జూన్ 21 : 'నమ్మించి మోసం చేశాడు.. మాకు న్యాయం చేయండి' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బాధితులు వేడుకున్నారు. మండల కేంద్రానికి చెందిన వ్యాపారి గణేశ్ 120 మంది వద్ద సుమారు రూ.10 కోట్ల వరకు అప్పులు చేసి పారిపోయాడు. దీంతో బాధితులు శుక్రవారం హైదరాబాద్‌కు వెళ్లి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. వ్యాపారి ఆచూకీ కనుక్కొని తమకు న్యాయం చేయాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని మంత్రి ఫోన్ చేసి పోలీసులను ఆదేశించారు.

## అరుంధతి రాయ్‌పై ఉపా కేసు ఎత్తేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న చిన్న చంద్రన్న

కొత్తగూడ, జూన్ 21 : రచయిత్రి అరుంధతి రాయ్, ప్రొఫెసర్ హుస్సేన్‌ను 'ఉపా' పేరుతో ప్రాసిక్యూషన్ చేయడం నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్న చంద్రన్న డిమాండ్ చేశారు. మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రజల హక్కులు హరించబడినప్పుడు దేశ పౌరులు, మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు ఉద్యమకారులు, పార్టీలు స్పందించి వారి హక్కులను కాపాడాలన్నారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం సదానందం, కంగాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నాయకుడి మృతి

గార్ల, జూన్ 21 : మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు దొడ్ల వీరయ్య శుక్రవారం మృతి చెందారు. నాయకులు పార్టీ జెండా, పూలమాల వేసి నివాళులర్పించారు. దొడ్ల వీరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందునూరి శ్రీనివాస్, ఈశ్వర్ లింగం తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో యోగా చేస్తున్న పోలీసులు

కేసముద్రం : యోగా ఆకృతిలో కూర్చున్న విద్యార్థులు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ పాఠశాలలతోపాటు జిల్లా కార్యాలయాల్లో విద్యార్థులు, అధికారులు ఆసనాలు వేశారు. జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర్‌ప్రసాద్‌తో పాటు సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, పీపీ వెంకటేశ్వర్లు, జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, డోర్నకల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీసు సిబ్బందితో కలిసి సీఐ ఉపేందర్‌రావు, బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో బయ్యారం, గార్ల ఎస్సైలు మౌలానా, జీనత్ యోగాసనాలు వేశారు. కేసముద్రం స్టేషన్ హైస్కూల్ విద్యార్థులు యోగా ఆకృతిలో కూర్చున్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని యతిరాజారావు స్మారక పార్క్‌లో శుక్రవారం తొర్రూరు, పెద్దవంగర, నెల్లికుదురు, నర్సింహులపేట ఎస్సైలు, సిబ్బందికి యోగా గురువు రాయపల్లి యాకయ్యతో కలిసి యోగా ప్రాముఖ్యత, లాభాలను వివరించారు. సిబ్బందితో ఆసనాలు వేయించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జయశ్రీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, డాక్టర్ నిరంజనీజకోటియా పాల్గొని ఆసనాలు వేశారు. మరిపెడ మండలంలోని ఎల్లంపేట, వీరారం, బీచ్‌రాజుపల్లి, తానంచర్ల, ఎర్జర్ల, నీలికుర్తి, అనేపురం తదితర గ్రామాల్లో, నెల్లికుదురు, నర్సింహులపేట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం, దంతాలపల్లి, కుమ్మరికుంట్ల, చిన్నగూడూరు మండల కేంద్రంతోపాటు ఉగ్గంపల్లి, మంగోరిగూడెం, టీసీ తండా ప్రభుత్వ పాఠశాలల్లో యోగా డేను నిర్వహించారు. పెద్దవంగర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు యోగాసనాలు వేశారు.

తొర్రూరులో యోగా ఆసనాలు వేస్తున్న పోలీసులు

మహబూబాబాద్ రూరల్ : యోగా చేస్తున్న జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్

సీజనల్ వ్యాధులపై సమీక్షిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్, జూన్ 21 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్‌లో ఆయన వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆరోగ్య, పంచాయతీ, మున్సిపల్, విద్య, సంక్షేమ శాఖలు సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. పారిశుధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులకు సూచించారు. డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలని, తాగునీరు కలుషితం కాకుండా వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. వాననీళ్లు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయిల్‌బాల్స్‌ను వేయించాలన్నారు. దోమలను అరికట్టేందుకు నిత్యం ఫాగింగ్ చేపట్టాలన్నారు.వారంలో ప్రతి మంగళ, శుక్రవారం డ్రై డే పాటించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారిణి బీ కళావతీబాయి, డిప్యూటీ సీఈవో నర్మద, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, అధికారులు వరలక్ష్మి, హరిప్రసాద్, బాలరాజు, శ్రీనివాసరావు, డీఈవో రామారావు, కిషన్‌రెడ్డి, శాంతికుమారి, రవీందర్, నరేశ్‌రెడ్డి, రంజిత్, బిందుశ్రీ, సుధీర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, కేవీ.రాజు, పురుషోత్తం, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## డీఈవోను సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్, జూన్ 21 : జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకు వత్తాసు పలుకుతున్న డీఈవో రామారావును వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల దోపిడీ ఎన్నిసార్లు వినతిపత్రాలు అందించినా డీఈవో రామారావు కనీసం స్పందించడం లేదన్నారు. డీఈవోకు ఫిర్యాదు చేసినా తమకు ఎలాంటి భయం లేదని మహర్షి, ఏకశిల వంటి విద్యాలయాల నిర్వాహకులు చెబుతున్నారని వాపోయారు. ఇలాగైతే జిల్లాలో విద్యా వ్యవస్థ కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గుగులోత్ సూర్యప్రకాశ్, గంధసిరి జ్యోతిబసు, బానోత్ సింహాద్రి, నాయకులు గుండ్ల రాకేశ్, వీరేందర్, మహేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని మహిళ మృతి

మహబూబాబాద్ రూరల్, జూన్ 21 : ఉరేసుకొని మహిళ మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం జరిగింది. ఎస్సై దీపికారెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని సోమ్లాతండాకు చెందిన గుగులోత్ అనిత (35) భర్త మంగు రెండు సంవత్సరాల క్రితం మృతి చెందాడు. తన కుమార్తె, కొడుకుతో కలిసి తండాలో కూలి పనులు చేస్తూ జీవిస్తున్నారు. కాగా, కొంతకాలంగా అదే తండాకు చెందిన గుగులోత్ బిచ్చా అనిత ఇంటికి తరచూ వస్తుండడంతో తండావాళ్లు ఏమనుకుంటారోనని మనస్తాపానికి గురై ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె కూతురు ఉమ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కేజీబీవీలో మొక్క నాటుతున్న హుస్సేన్‌నాయక్

## విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్

గూడూరు, జూన్ 21 : గిరిజన విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని దామరవంచ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల, బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలు, గిరిజన గురుకులాల విద్యార్థుల కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్సీవో భాగ్యలక్ష్మి, తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, ఎంఈవో శ్రీదేవి, ఎంఎన్‌వో రవికుమార్, ప్రిన్సిపాల్ ముత్తయ్య, ఎస్‌వో సునీత తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో కామన్ సర్వీస్ సెంటర్

గార్ల, జూన్ 21: మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో కామన్ సర్వీస్ సెంటర్ అందుబాటులో ఉన్నట్లు సీఈవో వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్‌లో ఆధార్, పాన్ కార్డు డౌన్‌లోడ్, సిబిల్ స్కోర్, ఈ-శ్రమ్, అన్ని రకాల ఇన్సూరెన్స్, పీఎం కిసాన్, ఈకేవైసీ వంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నెల్లికుదురు, జూన్ 21 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ భీముడు స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని హెచ్ఎం బాలరాజు అన్నారు. మండలంలోని నల్లగుట్ట తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మాజీ సర్పంచ్ స్కూల్ బ్యాగులు, షూస్ హెచ్ఎం బాలరాజు, నోట్‌బుక్స్, పెన్స్ హచ్యా, వాటర్ బాటిల్స్ పంచాయతీ కార్యదర్శి సునీత ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌నకు ఎంపిక

నెల్లికుదురు, జూన్ 21 : మండల కేంద్రంలోని నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బందారపు లుతిక, అక్షయ కేంద్ర ప్రభుత్వ ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ సాధించినట్లు హెచ్ఎం ఎం రవి తెలిపారు. శుక్రవారం విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి, సన్మానించారు. ఇద్దరు విద్యార్థులకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున 4 సంవత్సరాలు కేంద్ర ప్రభుత్వం అందుతాయని హెచ్ఎం తెలిపారు.

## వితంతువులకు చేయూతనివ్వాలి

తొర్రూరు, జూన్ 21: వితంతువులకు చేయూతనివ్వాలని బాల వికాస సెంటర్ మేనేజర్ వై రమ అన్నారు. ఈ నెల 23న అంతర్జాతీయ వితంతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని వెలికట్టలో శుక్రవారం బాల వికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంసీ మద్దెల రమ, శైలజ, ఎం శోభారాణి, ఎం సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు

ఇనుగుర్తి, జూన్ 21 : మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల్లో విజిలెన్స్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు చేశారు. విజిలెన్స్ సీఐ అనిల్‌కుమార్, ఏవోలు వెంకన్న, శ్రీనివాస్ కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహా ఎరువుల దుకాణానికి సంబంధించి ఓ గోదాములో తనిఖీ చేశారు. సుమారు రూ. 1.50 లక్షల విలువైన వరి, పత్తి విత్తనాలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.